క్లుప్తంగా

బియ్యం అందజేత



తరిగొప్పుల: మండలంలోని సోలిపూర్ గ్రామానికి చెందిన వల్లెపు పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దండెం ప్రకాశ్, ఎర్ర సిద్దులు, గాదెపాక శ్రీనివాస్ బాధిత కుటుంబసభ్యులను బుధవారం పరామర్శించి 50 కేజీల బియ్యం అందచేశారు. చెవిటి అర్జున్, నందరబోయిన ఐలయ్య, పల్లె నర్సింహులు, నారోజు నరసింహాచారి ఉన్నారు.

ఆర్థికసాయం



చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన బీజేపీ కార్యకర్త గాడిపెల్లి ప్రమోద్ తండ్రి మహేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా నాయకుడు రడపాక పవన్‌కుమార్ బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గొల్లపల్లి వాసు, బాల్నె శ్రీనివాస్, తోట శ్రీనివాస్, పిట్టల రమేష్, శంకర్, గుజ్జేటి రమేష్, శ్రీనివాస్, అంజి, గణేష్ ఉన్నారు.

హైనా దాడిలో దూడకు గాయాలు



బచ్చన్నపేట: హైనా దాడిలో దూడకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఆలింపూర్‌లో బుధవారం జరిగింది. గ్రామస్తులు, రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జ్యోతి బైరయ్య అనే రైతు పశువులను సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద కట్టేశాడు. ఉదయం వెళ్లి చూసేసరికి దూడ తీవ్ర గాయాలతో ఉందని, రాత్రి వేళ హైనా దాడి చేస్తున్నదన్నాడు. ఇప్పటి వరకు దాదాపు 30 మంది రైతుల దూడలను హైనా చంపివేసిందని, వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన పాడి గేదెలు.. దూడలు చనిపోవడంతో పాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హైనా నుంచి పశువులను రక్షించాలని కోరుతున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య



మల్లయ్య (ఫైల్)

రఘునాథపల్లి: అనారోగ్యం తాళలేక ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దాసన్నగూడెంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మచ్చ మల్లయ్య (75) భార్య లక్ష్మి ఏడాది క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. నాటి నుంచి కుమారుడు నర్సయ్యతో ఉంటూ జీవనం గడుపుతున్నారు. మల్లయ్య అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన మల్లయ్య ఉదయం భార్య సమాది వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతి చెందిన మల్లయ్యను స్థానిక రైతు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మల్లయ్య మనుమడు అఖిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేందర్ తెలిపారు. మల్లయ్యకు కుమారుడితో పాటు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలి

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుతవ ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలని వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్(వీఎస్‌ఎఫ్) జిల్లా కార్యదర్శి అనిల్ చౌహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అయన మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఐటీఐను ఏర్పటు చేయాలిని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు.

సంతాపం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని పాంనూర్ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ కబడ్డీ క్రీడాకారుడు కలకోల మహేందర్(51) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. మహేందర్ టీడీపీ ప్రభుత్వంలో 2005లో పాంనూర్ సర్పంచ్‌గా ఎన్నికై ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా పనిచేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడికి భార్య విజయ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా, మహేందర్ మృతిపట్ల ప్రస్తుత సర్పంచ్ కోతి రేణుకరాములు, ఎంపీటీసీ ఇనుగాల రజితరాజిరెడ్డితో పాటు పలువురు ప్రగాఢ సంతాపం తెలిపారు.

‘కంటి వెలుగు’ను విజయవంతం చేయాలి



జఫర్‌గఢ్: కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ



దేవరుప్పుల హైస్కూల్‌లో కంటివెలుగు మాక్ టెస్టింగ్ చేస్తున్న సిబ్బంది



బచ్చన్నపేట: ఆలింపూర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్

జఫర్‌గఢ్: మండలంలో గురువారం నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి కోరారు. మండలంలోని కూనూర్, జఫర్‌గఢ్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాల ఏర్పాట్లను ఎంపీడీఓ బుధవారం పరిశీలించి మాట్లాడారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

లింగాలఘణపురం: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీఓ మల్లికార్జున్, పశువైద్యాధికారి అనిత కోరారు. మండల కేంద్రంలో బుధవారం కంటి వెలుగుపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలతో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, పశువైద్యాధికారి పాల్గొని మాట్లాడారు. కళాకారులు సంజీవ, శంకర్, సాంబయ్య, సోమయ్య, బాలయ్య, రవి, సంతప్, శ్రీనివాసు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై సమీక్ష..

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లపై మండల స్పెషల్ ఆఫీసర్ లత, ఎంపీడీఓ మల్లికార్జున్, ఏపీఎం శంకరయ్య సమీక్షించారు. అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఐకేపీ వీఓఏలతో చర్చించి తగిన విధంగా సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి

బచ్చన్నపేట: కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ వినయలత అన్నారు. మండలంలోని ఆలింపూర్, బచ్చన్నపేట గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించి మాట్లాడారు. ఎంపీడీఓ రఘురామకృష్ణ, మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, సర్పంచ్‌లు మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, కార్యదర్శులు అనిల్ రాజ్, రేవతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్కరాజుపల్లిలో కంటివెలుగుపై గ్రామసభ

తరిగొప్పుల: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్ సూచించారు. బుధవారం మండలంలోని అక్కరాజుపల్లిలో పంచాయతీ కార్యదర్శి గొట్టం అమరేందర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామపంచాయతీ ప్రాంగణంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కంటి చూపు సమస్యలు కలిగిన వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం: కంటి వెలుగుపై ప్రచారం నిర్వహిస్తున్న కళాకారులు, పాల్గొన్న అధికారులు



తరిగొప్పుల: గ్రామసభలో మాట్లాడుతున్న వీరేందర్

కంటివెలుగు మాక్‌టెస్టింగ్..

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం కంటిచూపు ప్రసాదించేందుకు తలపెట్టిన కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు ధర్మాపురం హైస్కూల్‌లో మాక్‌టెస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన తేదీల్లో రెండు గ్రామాల చొప్పున తగిన మౌలిక వసతుల కల్పించి కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా అవసరార్థులకు అద్దాలు పంపిణీతోపాటు శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు రమాదేవి, అశోక్, రేణుక, ఉపేందర్, వైద్యులు యేల అనిల్‌కుమార్, మనోజ్, వైద్య, ఐకేపీ, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష ఎన్నిక సన్నాహక సమావేశం

లింగాలఘణపురం: కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష ఎన్నిక సన్నాహక సమావేశం బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీలో విబేధాలు వీడి అంతా కలిసికట్టుగా పని చేయాలనే లక్ష్యంతో నూతన అధ్యక్షుడి ఎన్నికకు సమావేశం ఏర్పాటు చేసినట్లు నర్సింహులు తెలిపారు. నూతన అధ్యక్షుడి కోసం కొల్లూరి నర్సింహులు, కొడె ఆంజనేయులు, సాదం విజయ్‌మనోహర్, కేమిడి భిక్షపతి, బూడిది సదానందం, కొండబోయిన రాజు, రాగం నర్సింహ్ములు, గుగ్గిళ్ల నర్సింహులు పోటీలో ఉన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని అధిష్టానానికి పేర్లను పంపించడం జరుగుతుందని నర్సింహులు తెలిపారు. సమావేశంలో మండలంలోని గ్రామాల కార్యకర్తలతో పాటు సీనియర్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, బిట్ల బాబు, అశోక్, కీసర వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, నీలం మోహన్, సంపత్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో అడ్మిషన్లు

నర్మెట: స్థానిక మోడల్ స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి.శరత్ కుమార్ బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. ఫిబ్రవరి 15 వరకు 6 నుంచి 10 తరగతులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 8 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని 16న ప్రవేశ పరీక్ష నిర్వహింపబడుతుందని, జూన్ 1నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ప్రభుత్వం మోడల్ స్కూల్‌ల ద్వారా అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని తెలిపారు.

ఖమ్మం సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



బచ్చన్నపేట: సభకు తరలుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: నినాదాలు చేస్తున్న నాయకులు



నర్మెట చౌరస్తా నుంచి వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పాలకుర్తి టౌన్: ఖమ్మంకు తరలివెళ్తున్న నాయకులు



తరిగొప్పులలో..

ఖమ్మంలో జరిగిన బీఆర్‌ఎస్ భారీ బహిరంగ సభకు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు వివిధ వాహనాల్లో బుధవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా జై బీఆర్‌ఎస్, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఆర్థిక ద్రవ్యోల్బణానికి పాటుపడుతున్న బీజేపీని గద్దె దించే లక్ష్యంగా సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్‌ను స్థాపించారన్నారు. బీజేపీ హటావో దేశ్ కీ బచావో నినాదంతో ముందుకు వెళ్తున్నామని, రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయడమే బీఆర్‌ఎస్ లక్ష్యమన్నారు. బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

–సాక్షి నెట్‌వర్క్

క్యాలెండర్ల ఆవిష్కరణ



జనగామ రూరల్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మత్స్యకారులు

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని ఆధిత్య ఆస్పత్రి ఆవరణలో తెలంగాణ మత్స్యకారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ మాచర్ల భిక్షపతి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురిగెల రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణచందర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, గోనెల వెంకన్న, శ్రీను, రామస్వామి, రమేష్, కుమార్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

పల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో..

చిల్పూరు: పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పాఠశాల హెచ్‌ఎం కేతిడి నరసింహారెడ్డి అధ్యక్షతన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ క్యాలెండర్‌ను సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు మారడోజు నరసింహరావు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, అంజయ్య, ప్రకాష్, సురేష్, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, రజిత, లక్ష్మి, వనజరాణి, మమత, సీఆర్‌పీ రవీందర్ పాల్గొన్నారు.

జీఎంపీఎస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని తహసీల్ ముందు గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా క్యాలెండర్‌ను తహసీల్దార్ విమల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బోల్ల రాజ్‌కుమార్, ఆవుల ప్రభాకర్, గాద్దుల లింగయ్య, బోడ రాజయ్య, బుర్ర కోటిలింగం, గజ్జెల గట్టయ్య, అశోక్, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం..

లింగాలఘణపురం: మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్లకొండ వెంకటేశ్, ఉపాధ్యక్షుడు మహేందర్, శ్రీధర్, కార్యదర్శి సమ్మయ్య, స్థానిక గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షుడు స్వామి తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



జనగామ: ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రామిని హరీష్, నాయకులు



రఘునాథపల్లిలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

జనగామ/రఘునాథపల్లి/బచ్చన్నపేట/జఫర్‌గఢ్/లింగాలఘణపురం/పాలకుర్తిటౌన్/దేవరుప్పుల: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని జనగామ పట్టణంతోపాటు పలు మండలాల్లో టీడీపీ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన ఎం.రామారావు భావి తరాలకు ఆదర్శప్రాయుడని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు తమ గుండెల్లో ఎన్టీఆర్‌ను దేవుడిగా గుడి కట్టుకున్నారని, ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్, పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ఎల్లేష్, నాయకులు బెడిదే మైసయ్య, సురుగు సతీష్ గౌడ్, రు బాబు, చీకట్ల నవీన్ గౌడ్, పరకాల శ్రీనివాస్ గౌడ్, గడ్డం కృష్ణ, నామాల శ్రీనివాస్‌గౌడ్, కదారు ప్రవీణ్, బొక్క రాంచంద్రయ్య, కొంగరి నర్సింగరావు, అల్లాదుర్గం వెంకటేశ్వర్లు, రామిని హరీష్, రాపర్తి యాకయ్య, సిహెచ్ సోమనర్సయ్య, గొరిగె మల్లయ్య, వృకోధర్ రెడ్డి, గజ్జెలి వెంకన్న, దామెర వెంకటేశ్వర్లుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఘన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సతీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు చేసిన హామీలను విస్మరిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కత్తుల కట్టయ్య,మంతెన ఇంద్రారెడ్డి, మేకల మల్లేష్, నాగబండి సంతోష్, గోనెల ఎల్లయ్య, సంపత్ రెడ్డి, మధు, సుమన్‌నాయక్, శ్రీనివాస్, మహేష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఉపేందర్, నీల రాకేష్, కుమార్, రాజు, సురేష్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం



మందులు ఇస్తున్న సర్పంచ్, క్లబ్ ప్రతినిధులు

జఫర్‌గఢ్: లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి వారి ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగల్లులో ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు మధుమేహ నిర్ధారణ పరీక్షలను బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలతో పాటు 250 మందికి మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, అయిత సంతోష్, అమంచ మధుసూదన్, గౌరిశెట్టి అనిల్ కుమార్, కోశాధికారులు నాయిని విజయ్‌చందర్, బత్తిని సురేందర్, ఎండి దస్తగిరి, శ్రీనివాస్, దుస్స నరేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



జనగామ రూరల్: లయన్స్ క్లబ్ జనగామ సీనియర్ సభ్యుడు దోసపాటి శేఖర్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పట్టణంలోని స్థానిక రాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి రూ.5,100 ఆర్థిక సాయం అందజేశారు. రీజియన్ చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కృష్ణ జీవన్ బజాజ్, సంజీవరెడ్డి, చిదురాల బాబు, కూతటి ఉప్పలయ్య, సందీప్, రజిత తదితరులు పాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేయండి



తహసీల్దార్ అంజయ్యకు వినతిపత్రం అందజేస్తున్న చీటూరు గ్రామస్తులు

లింగాలఘణపురం: డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులుగా అర్హులైన వారిని ఎంపిక చేయాలని బుధవారం చీటూరు గ్రామస్తులు తహసీల్దార్ అంజయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల గ్రామసభ నిర్వహించి కొంతమంది లబ్ధిదారులను ఎంపిక చేశారని, మరోసారి పరిశీలించి నిజమైన అర్హులకు మాత్రమే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ వర్కింగ్ కన్వీనర్ నాగేందర్, ఎంపీటీసీలు రాజిరెడ్డి, సిద్దు, చీటూరు గ్రామస్తులు కుమార్, వాతాల పరశురాములు, జి.శ్రీనివాసు, పి.సోమరాజు, జి.ఎల్లయ్య, ఎ.నాగయ్య, బి.యాదయ్య, జి.కిరణ్, రాజు, శేఖర్, ప్రవీణ్, మల్లయ్య, ఉపేందర్ ఉన్నారు.

మిషన్ భగీరథ నీరు వృథా



బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలో పైపులైన్ లీకేజీతో మిషన్ భగీరథ నీరు వృథాగా పోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలని లక్షలు ఖర్చు చేసి గ్రామాలకు పంపింగ్ చేస్తుంటే పోచన్నపేటలో మాత్రం అందుకు విరుద్ధంగా పైపులైన్ లీకేజీని అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో వాటర్ ట్యాంక్‌కు వెళ్లే పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా రోడ్డుపై పోతుండడంతో వాహనదారులు, పాదాచారులు, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని భగీరథ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకేజీని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.